క్లుప్తంగా

మంచినీటి బోర్ల పనులకు శంకుస్థాపన



వద్దాది ఎస్సీ కాలనీలో బోరుపనులకు శంకుస్థాపన చేస్తున్న రాంబాబు

బుచ్చెయ్యపేట : వద్దాది ఎస్సీ కాలనీలో మంచి నీటి బోరు పనులను స్థానిక జెడ్పీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి దొండా రాంబాబు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. జిల్లా పరి షత్ నిధుల నుంచి ఈ రెండు బోర్లకు నిధులు మంజూరు చేసారని జెడ్పీటీసీ రాంబాబు తెలి పారు. వైస్ ఎంపీపీ దోండా లలితా నారాయ ణమూర్తి, ఎంపీటీసీ రమణ, గుమ్మడి ప్రసాదు, కొండబాబు పాల్గొన్నారు.

వైద్యుల రిలే దీక్షలకు సంఘీభావం



నల్లబ్యాడ్జీలతో సంఘీభావం తెలుపుతున్న పారామెడికల్ సిబ్బంది

రోలుగుంట : పీహెచ్‌సీ వైద్యులు చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పీహెచ్‌సీల్లో పని చేస్తున్న పారా మెడికల్ సిబ్బంది సోమవారం నల్లబాడ్జీలు ధరించి దీక్షలు చేపట్టిన వైద్యులకు సంఘీభావం తెలిపారు.

మండల అధికారుల సంక్షేమ సంఘం ఏర్పాటు



నూతన సంఘాన్ని అభినందిస్తున్న మండలస్థాయి అధికారులు

మాకవరపాలెం: మండల అధికారుల సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా ఎంఈవో మూర్తి ఎన్నిక య్యారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం నూతనంగా మండల అధికా రుల సంఘ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్ని కలో అధ్యక్షుడిగా మూర్తి, గౌరవ అధ్యక్షుడిగా తహసీల్దార్ వెంకటరమణ, కార్యదర్శిగా ఏవో అప్పారావు, ఉపాధ్యక్షులుగా ఏపీఎం మంగ, ట్రెజరర్‌గా విద్యుత్ ఏఈ బాలకృష్ణ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో చాయాసుధ, ఆర్‌అండ్‌బి ఏఈ నారాయణరెడ్డి, పివిల్‌సప్‌లై డిటి ఈశ్వరరావు, ఎంఈవో అచ్యు తరావు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులు

మాకవరపాలెం: మండలానికి 11 మంది నూతన ఉపాధ్యాయులను కేటాయించినట్టు ఎంఈవోలు అచ్యుతరావు, మూర్తి తెలిపారు. ఈ మేరకు మండల విద్యాశాఖ కార్యాలయం లో సోమవారం నూతన ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులు అందజేశారు.

రోలుగుంట : మండలంలో ఇటీవల డీఎస్సీలో ఎంపికై న వారిలో 15 మంది ఉపాధ్యాయ పోస్టులు మంజూరు అయినట్టు మండల విద్యాశాఖాధికారులు 1,2, జాను ప్రసాద్, పి.జగ్గారావు తెలిపారు. నియామక ఉత్తర్వు లతో సోమవారం జాయిను అయ్యారని వారు తెలిపారు. వీరిలో ఎస్జీటీ-1, స్కూల్ అసిస్టెం ట్లు-14 మంది ఉన్నారన్నారు. జె.నాయుడు పాలెం ఎంపీపీ పాఠశాలలో ఎస్జీటి టీచర్‌కు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారని, ఇపుడు ఆ ఎస్జీటీ పోస్టు-1, మరో అయిదు స్కూల్ అసిస్టెంటు పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని వారు తెలిపారు.

రావికమతం : 2025 డీఎస్సీ ద్వారా నియమి తులైన ఉపాధ్యాయుల్లో మండలానికి 34 మంది కొత్త ఉపాధ్యాయులను కేటాయించారని ఎం ఈవో లింగమూర్తి అన్నారు. ఉన్నత, ప్రాథమికో న్నత పాఠశాలలో బోధించడానికి స్కూల్ అసిస్టెం ట్‌లు బయాలజీ సైన్స్, సాంఘిక శాస్త్ర, హిందీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా నియమితులయ్యార న్నారు. దీంతో సోమవారం ఎంఈవో కార్యా లయంలో జాయినింగ్ రిపోర్టులు అందజేశారు.

22 నుంచి జిల్లాస్థాయి భజన పోటీలు

రోలుగుంట: కార్తీక మాసం పురస్కరించుకొని కుసుర్లపూడి బాబా ఆశ్రమం వద్ద ఈ నెల 22 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకూ జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు గండి సింహాద్రి తెలిపారు. ప్రవేశ రుసుము రూ.200 చెల్లించి నమోదు చేయించుకో వాలన్నారు. పోటీలకు ఎవరి వాయిద్య పరిక రాలు వారే తెచ్చుకోవాలని, సంప్రదాయ దుస్తులు ధరించాలని తెలిపారు. ఈ నెల 18న కుసర్లపూడి బాబా ఆశ్రమ అవరణలో ఉదయం 11 గంటలకు డ్రా తీసి టీంలను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల భజన బృందాలు ఆ రోజు హాజరు కావాలన్నారు. విజేతలకు రూ.10 వేలు (ప్రథమ) రూ.5 వేలు(ద్వితీయ) రూ.3 వేలు (తృతీయ) బహుమతి ఇవ్వడం జరు గుతుందన్నారు. ఆసక్తి గల వారు 9652903163, 9441039181 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కల్తీ మద్యం.. ప్రాణాలతో చెలగాటం

- మద్యం మాఫియాను అరికట్టాలని నినదించిన ప్రజలు
- వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో భారీ ర్యాలీ
- ఆందోళనలో భారీ ఎత్తున పాల్గొన్న మహిళలు
- ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం



మాడుగులలో ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, వెఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు అనురాధ తదితరులు



మాడుగులలో నిరసన ర్యాలీ

మాడుగుల : రాష్ట్రంలో కల్తీ మద్యం తయారు చేసి పేద ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మద్యం మాఫియాను కఠినంగా శిక్షించాలని, వైఎ స్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం జోన్ వన్ వర్కిం గ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ అన్నారు. మాజీ సీఎం , వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఉప ముఖ్య మంత్రి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు బూడి ముత్యాలనాయుడు ఆధ్వ ర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కల్తీమద్యం తయారీపై చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎడతెరిపిలేని వర్షం సైతం లెక్కచే యకుండా ప్లకార్డులతో మహిళలు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ కూటమి సర్కారు కల్తీ మద్యాన్ని ప్రోత్సహించి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడు తోందని దుమ్మెత్తి పోశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం , అవసరమైన మందులు అందక పోగా, నారావారి కల్తీ మద్యం మాత్రం గ్రామాల్లో ఏరులై పారుతోందని విమర్శించారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజాసంక్షేమాన్ని పక్కన పెట్టి కల్తీమద్యంతో వీధికో బెల్టు షాపులు పెట్టి డబ్బులు సంపాదించుకున్న కూటమి సర్కా రును ఏం చేయాలో ప్రజలే నిర్ణయించుతారని జ్యోస్యం పలికారు. అనంతరం ఎక్సైజ్ శాఖ అధి కారులకు వినతి పత్రం అందజేసి, కల్తీ మద్యం అరికట్టడం కోసం సంతకాలు సేకరించారు. మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు మాట్లాడుతూ కూటమి సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కల్తీ మద్యంతో పాటు, బెల్టు షాపులను అరికట్టాల న్నారు. మాడుగుల, దేవరాపల్లి, చీడికాడ, ఎంపీ పీలు, తాళ్ళపురెడ్డి వెంకటరాజారామ్, చింతల బుల్లి లక్ష్మి, కురచా జయమ్మ, జెడ్పీటీసీలు, కర్రి సత్యం, కిముడు రమణమ్మ, వైఎస్సార్ సీపీ మం డల పార్టీ అధ్యక్షులు రామధర్మజ, బాబూరావు, గొళ్లవిల్లి రాజబాబు, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీని వాసరావు, స్వామినాయుడు, వైస్ ఎంపీపీలు విజయలక్ష్మి, కొత్తపల్లి శ్రీనివాస్, దర్మిశెట్టి స్వాతి కొండబాబు, సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్ వరహాలు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తాముల ప్రేమ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు షేక్ ఉన్నీషా, షేక్ సూర్యనారాయణ, ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, వైఎ స్సార్‌సీపీ నాయకులు కోరుకొండ చెల్లం నాయుడు, కాళ్లరాము, అప్పలనాయుడు, కుక్కర శ్రీధర్, సయ్యపురెడ్డి సత్తిబాబు, యడ్ల హేమంతకు మార్, పుట్టా మురళీకృష్ణ పాల్గొన్నారు.

సీబీఐ విచారణ జరిపించాలి



ఎక్సైజ్ సీఐకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలు సాగిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతుందని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ధ్వజమెత్తారు. పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్య క్రమంలో భాగంగా నల్లబాడ్జీలు ధరించి మాజీ ఎమ్మెల్యే గణేష్, పార్టీ నాయకులతో ఎక్సైజ్ కార్యాలయం వద్ద సోమవారం వర్షంలో నిరసన చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీఐ సునీల్ కుమార్‌కు అందజేశారు. ఈ సం దర్భంగా గణేష్ మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీ కూటమి ప్రభుత్వంలో కుటీర పరిశ్ర మలా మారిందన్నారు. టీడీపీ నాయకులు నకిలీ మద్యం అమ్మకాలు ద్వారా కోట్లాది రూపాయాలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు శిష్యుడు, మాకవర పాలెం మండలానికి చెందిన టీడీపీ నాయకుడు రుత్తల రాము పరవాడ ప్రాంతంలో కోట్ల రూపా యల విలువ చేసే నకిలీ మద్యంతో ఇటీవల పట్టు బడ్డారన్నారు. నర్సీపట్నంలో ఉన్న మద్యం దుకా ణాలు స్పీకర్ అనుచరులేవేనని, ఈ దుకాణాల్లో విచ్చలవిడిగా నకిలీ మద్యం విక్రయాలు జరుగు తున్నాయని, ప్రాణనష్టం జరగకముందే నర్సీప ట్నంలో నకిలీ మద్యం అమ్మకాలను ఆరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.10లకు బాటిల్ తయారు చేసి రూ.100కు విక్రయిస్తున్నారన్నారు. కల్తీ మద్యంపై సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉం టే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు సొంతజిల్లా చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమలు వెలుగు చూసా యన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ తమరాన అప్ప లనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, నర్సీపట్నం, మాకవరపాలెం ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, రుత్తల సర్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, మాకవరపాలెం మం డలం పార్టీ అధ్యక్షులు చిటికల రమణ, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, యువజన విభాగం నాయకులు తమరాను, జిల్లా నాయకులు బొడ్డు గోవిందరావు,బూత్ కమిటీల విభాగం నాయకులు సుర్ల చంద్రశేఖర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కణితి అన్నపూర్ణ, పార్టీ నాయకులు లోకవరపు శారద, గంటా లలిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

‘ప్రభుత్వ పెద్దల అండతోనే కల్తీ మద్యం’



చోడవరంలో ఎక్సైజ్ సీఐ పాపునాయుడుకు వినతిపత్రం ఇస్తున్న మహిళలు, మాజీ మంత్రి అమర్‌నాథ్

చోడవరం : రాష్ట్రంలో కల్తీ మద్యం తయారీని ఒక కుటీరపరిశ్రమగా కూటమి ప్రభుత్వం నిర్వహి స్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ ధ్వజమెత్తారు. కల్తీ మద్యం అమ్మకా లపై రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఆందోళనలో భాగంగా చోడవరం ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆ పార్టీ శ్రేణులు, మహిళలు ముట్టడించారు. ఒక పక్క భారీ వర్షం కురుస్తున్నప్పటికీ మహిళలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు చోడవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి కొత్తూరు జంక్షన్ మీదుగా గవరవరం రోడ్డులో ఎక్సైజ్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహిం చారు. అక్కడ ధర్నా చేశారు. కల్తీ మద్యం తయా రీదారులందర్నీ అరెస్టు చేయాలని, ప్రజల ప్రాణాలను హరిస్తున్న కల్తీమద్యాన్ని వెంటనే నిర్మూలించాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళ నలో పాల్గొన్న గుడివాడ అమర్‌నాథ్ మాట్లా డుతూ కల్తీ మద్యం తయారీ వెనుక ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు పూర్తిగా విస్మరించి దోపిడీ ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆ పార్టీ తరపున గతంలో పోటీచేసిన కొందరు ఈ వ్యాపారంలో భాగస్వాములై ఉన్నారని, వారంద ర్నీ చట్టం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువం టి కల్తీలు జరగకూడదనే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కనుసన్నల్లోనే నడిపి ఎటువంటి కల్తీ జరగకుండా చర్యలు తీసు కోవడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక వెంటనే మద్యం అమ్మకాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ద్వారా కల్తీ మద్యాన్ని ప్రోత్స హించిందన్నారు. పరవాడతోపాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కల్తీ మద్యం తయారీ జరుగు తోందన్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చి నప్పటికీ ఎక్కడా చర్యలు తీసుకోలేదంటే ప్రభుత్వ పెద్దల హస్తం ఇందులో ఉందన్నది స్పష్టమౌతోందన్నారు. మద్యం అమ్మకాలపై చం ద్రబాబు నెలకు రూ. వెయ్యికోట్లు అక్రమంగా సంపాదిస్తున్నారని అమర్‌నాథ్ ఆరోపించారు. ఏదో నామమాత్రంగా సిట్‌వేసి చేతులు దులుపు కొంటే ప్రజలు సహించరని, కల్తీ మద్యంపై పూర్తి స్థాయిలో సీబీఐ విచారణ చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొండ రాంబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, మాజీ ఎంపీటీసీ బలిరెడ్డి నాగమణి, జెడ్పీటీసీ పోతల శ్రీనువాసరావు, ఎంపీపీలు పైల రాజు, శ్రీనువాసరావు, ముక్కా మహాలక్ష్మి నాయుడు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, కంచిపాటి జగ్గారావు, మం డల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, సీడీసీ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, పార్టీ నాయకులు శరగడం సిమ్మినాయుడు, పల్లా ధనాజీ, ఓరుగంటి నెహ్రూ, వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి, శరగడం నాగేశ్వరరావు, బైన ఈశ్వరరావు పాల్గొన్నారు.

భూమి చదును పనులు అడ్డుకున్న నిర్వాసితులు



పనులు అడ్డుకున్న భూ నిర్వాసితులు

మాకవరపాలెం: ఏపీఐఐసీ భూముల్లో చేపట్టిన భూమి చదును పనులను అన్‌రాక్ నిర్వాసితులు అడ్డుకున్నారు. మండలంలోని రాచపల్లి వద్ద నిర్మిం చిన అన్‌రాక్(పయనీర్) అల్యూమీనియం రిఫైనరీ కోసం 2008లో 2200 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. అయితే భూ సేకరణ సమయంలో హామీ ఇచ్చిన ఇంటికి ఒక ఉద్యోగం, పాడి గేదెలు, రెండు సెంట్ల స్థలం ఇప్పటికీ అందించలేదు. మరికొందరికి ఇళ్లస్థలాలు, అదనపు ప్యాకేజీ రూ.50 వేల పరిహారం అందలేదు. ఈ నేపథ్యంలో సోమవారం రామన్నపాలెం, చినరాచపల్లి, వెంక య్యపాలెం గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు పనులను భూమి చదును పనులను అడ్డుకున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పనులు చేయనిచ్చేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సుర్ల లక్ష్మినాయుడు, చుక్కా పోతురాజు, నిర్వాసితులు పాల్గొన్నారు.

పీజీఆర్‌ఎస్‌లో 17 అర్జీలు



ఆర్డీవో రమణకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

నర్సీపట్నం : ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో 17 అర్జీలు వచ్చాయి. ఆర్డీవో వి.వి.రమణ ప్రజల నుంచి వినతులు స్వీక రించారు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేషన్ షాపునకు వెళ్లి బియ్య తెచ్చుకోవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నామని, దగ్గరలో ఉన్న డిపో లకు మార్చాలని మున్సిపాలిటీ 21 వ వార్డు బలి ఘట్టంకు చెందిన 50 కుటుంబాల వారు ఆర్డీవోకు విన్నవించుకున్నారు. ఈ సమస్యను పరిష్కరిం చాలని అక్కడే ఉన్న తహసీల్దార్ రామారావును ఆర్డీవో ఆదేశించారు. జేజేఎం పథకంలో రూ.22 లక్షలు వెచ్చించి వాటర్ ట్యాంక్ నిర్మించారని, విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల నిరుప యోగంగా ఉందని, ఫలితంగా తామంతా కలుషిత నీరు తాగుతున్నామని రోలుగుంట మం డలం, గొల్లపేట గ్రామస్తులకు పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేశారు. వాటర్ స్కీమ్‌ను వినియోగంలో తెచ్చి తాగునీటి ఇబ్బందిని తొలగించాలని ఆర్డీ వోను కోరారు. భూసంబంధిత సమస్యలపై ఎక్కు వగా ఫిర్యాదులు వచ్చాయి.

తక్షణం రేషన్‌డిపో మంజూరు చేయాలి



అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న గిరిజనులు, సీపీఎం నేతలు వెంకన్న, దొర

దేవరాపల్లి: చింతలపూడి పంచాయతీకి తక్షణమే ప్రత్యేక రేషన్ డిపో మంజూరు చేయాలని డిమాం డ్ చేస్తూ సోమవారం స్థానిక గిరిజనులు ఆందోళన చేపట్టారు. వీరికి ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, గిరిజన సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు దొర మద్దతు పలికారు. చింతలపూడి పంచాయతీ పరిధిలోని సమ్మెద, వీర భద్రపేట, బల్లిపురం, నేరెళ్లపూడి, బోడిగరువు, మదనగరువు, కొక్కిలబంద, జారురాయి కొత్తవ లస, కొత్తూరు, కోరాడ, చింతలపూడి, వంతివాని పాలెం గ్రామాల్లోని గిరిజన ప్రజలంతా తామరబ్బ పంచాయతీలోని ముకుందపురం రేషన్ డిపోకు వెళ్లి రేషన్ తెచ్చుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చింతలపూడి పంచాయతీలో సుమారు 385 రేషన్ కార్డులు ఉన్నాయని, వాహన సౌకర్యం లేక పోవడంతో వీరంతా కాలినడకన సుదూరం వెళ్లి రేషన్ తెచ్చుకుంటున్నారన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని చింతలపూ డికి ప్రత్యేక రేషన్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు డి.యర్రవరంలో నల్లకొండమ్మ తల్లి పండగ



డి.యర్రవరంలో శ్రీనల్లకొండమ్మ తల్లి ఆలయం

నాతవరం: డి.యర్రవరం గ్రామంలో నల్లకొండమ్మ తల్లి పండగను మంగళవారం ఘనంగా జరపడానికి ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మొదట్లో అమ్మవారిని వేపచెట్టు నీడలో భక్తులు పూజించేవారు. చెట్టు నీడలో ఉండే అమ్మవారికి డి.యర్రవరం గ్రామా నికి చెందిన భక్తుడు చింతంరెడ్డి బెన్నయ్యనాయుడు ఆలయ నిర్మించేందుకు ముందుకు వచ్చాడు. తన సొంత భూమిని ఉచితంగా కేటాయించి ఆ స్థలంలో దాతల సాయంతో ఆలయం నిర్మించారు. అప్పట్నుం చి ప్రతి ఏటా అమ్మవారి పండగను ఘనంగా నిర్వ హిస్తున్నారు. పండగ సందర్భంగా మంగళవారం ఉదయం నుంచే గుర్రాల పరుగు పోటీలు, శక్తి వేషాలు, మహిళల కోలాటాలు నిర్వహించనున్నారు. నాతవరం ఎస్ఐ వై, తారకేశ్వరరావు పోలీసు బం దోబస్తు ఏర్పాటు చేశారు.

నాయకుల నిర్బంధం తగదు

నర్సీపట్నం : ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న నాయకులపై గృహనిర్బంధం అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి అన్నారు. బల్‌డ్రగ్ పార్కు వద్దని ఆందోళన చేస్తున్న మత్స్యకా రులకు అండగా నిలిచి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.అ ప్పలరాజును ప్రభుత్వం గృహనిర్బంధంలో ఉం చడం దారుణమన్నారు. ప్రభుత్వ చర్యను నిరసిస్తూ సీపీఎం నాయకులు సోమవారం తీవ్రంగా నిరసన తెలిపారు.

పాడి రైతులకు దాణా బేసిన్లు పంపిణీ

మాడుగుల రూరల్: మండలంలో నాలుగు పాలసొ సైటీ పరిధిలో గల పాడి రైతులకు దాణా బేసిన్లు సోమవారం ఉదయం పంపిణీ చేశారు. వీరవల్లి అగ్రహారం -1, 2, సొసైటీలతో పాటు శ్రీరామ్‌నగర్, చింతలూరు, సొసైటీ పరిధిలో 373 మంది గల సభ్య రైతులకు డెయిరీ డైరెక్టరు శీరం రెడ్డి సూర్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీరవల్లి -1 సొసైటీ పరిధిలో బేసిన్లు పం పిణీ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాడి రాజేశ్వరావు, కార్యదర్శి మజ్జి ఈశ్వరావు, డెయిరీ చోడవరం యూనిట్ మేనేజర్ జి.రాము, సూపర్‌వైజరు ఆదిప్పారావు, అయా గ్రామాలు పాలసొసైటీ అధ్యక్షులు, వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

దేవరాపల్లి : సామాన్యుడి వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టంపై ప్రజలకు, అధికారులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ డిమాండ్ చేశారు. దేవరాపల్లిలో సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 12నాటికి ఈ చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజలు, అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకపో వడం దారుణమన్నారు. విద్యార్థి దశ నుంచి చట్టంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు.

వైద్యుల సమ్మెకు సంఘీభావం



పీహెచ్‌సీ వద్ద నిరసన తెలుపుతున్న సిబ్బంది

గొలుగొండ : సమ్మెలో ఉన్న వైద్యులకు పీహెచ్‌సీ పరిధిలో ఉన్న సిబ్బంది సోమవారం సంఘీభావం తెలిపారు. 9 రోజుల నుంచి వైద్యులు పూర్తిగా విధు లకు దూరం కావడం విజయవాడలో ధర్నాలో ఉం డడంతో వారికి పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న ఇతర సిబ్బంది మద్దతు తెలిపారు. వైద్యుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. నల్లబ్యాడ్జీలు ధరించి ఆస్పత్రిలో నిరసన తెలిపారు.

లింగ వివక్షను నిరోధించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో రమణ

నర్సీపట్నం : లింగ అసమానతలను నిరోధించేం దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భద్రత, విద్యా అవకాశాలను కల్పిస్తున్నాయని ఆర్డీవో వి.వి.రమణ పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడుతూ ఆడపిల్లలు కోసం ప్రభుత్వాలు సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. లింగ నిర్ధారణ పరీక్ష లను అరికట్టాలన్నారు. బాల్య వివాహాలు, వేధిం పులు, లింగ అధారిత హింస వంటి ఘటనలు నిరోధానికి అనేక చట్టాలు ఉన్నాయన్నారు.

గెడ్డ పోరంబోకు భూమిని కాపాడాలి



తహసీల్దార్ వెంకటరమణకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

మాకవరపాలెం: ఆక్రమణకు గురైన గెడ్డ పోరం బోకు భూమిని కాపాడాలని వైఎస్సార్‌సీపీ నాయకులు తహసీల్దార్ వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. మండలంలోని తామరం రెవెన్యూలో గల సర్వే నంబర్ 61/3 లోని 20 ఎకరాల గెడ్డా పోరం బోకు భూమి ఆక్రమణలపై సాక్షిలో కథనం ప్రచురి తమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిటి కెల రమణ, మాజీ ఎంపీపీ రుత్తల సత్యనారా యణ, నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. 61/3లోని గెడ్డా పోరంబోకు భూమిని యంత్రాలతో చదును చేయడంతో 2013 డిసెం బర్‌లో ప్రస్తుత టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్.వై. పాత్రుడుపై క్రిమినల్ కేసు నమోదైందన్నారు. మరలా ఇదే భూమిలో అధికార పార్టీ వ్యక్తులు మొక్కలు నాటుతున్నారని, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు రుత్తల వాసు, భీమిరెడ్డి గోవింద, పాశపు నాగేశ్వరరావు, మట్ల చంటి, తాతాజీ పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణపై పోస్టర్ విడుదల



గొలుగొండలో కోటి సంతకాల సేకరణపై పోస్టర్ విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గొలుగొండ: మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం కాకుండా మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంత కాల సేకరణ కార్యక్రమంలో బాగంగా గొలుగొండలో వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు పోస్టర్ విడుదల కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సుర్లగిరిబాబు, మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు కొరుప్రోలు పాణీశాంతారామ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాతతోపాటు ఇతర నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం అయితే పేదవాడికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై మాజీ సీఎం జగన్‌మో హన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సంతకాలు సేకరణ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ సుర్లబాజీ, యూత్‌పార్టీ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, ఎంపీటీసీలు, సర్పం చ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో అధికార ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదం

మాడుగుల: వద్దాది తాటిపర్తి, ఆర్‌అండ్‌బీ రోడ్డు అత్యవసర సమయాల్లో ప్రయాణించే వీలు లేకుం డా గోతుల మయంగా మారిందని, దీనిపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా స్పందించలేదని ప్రజా ప్రతినిదులు సభ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక మండల పరి షత్ సమావేశమందిరంలో ఎంపీపీ వెంకట రాజా రామ్ అధ్యక్షతన ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరి గింది. రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని ఆర్ అండ్‌బీ అధికారులపై మాజీ ఎంపీపీ రామధర్మ జతో పాటు ప్రజా ప్రతినిధులు నిలదీశారు. దీనిపై తీర్మానం చేసి జిల్లా అధికారులకు నివేదిక పంపించి రోడ్డు బాగుచేయాలన్నారు. రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైం దని, అధికారులు నిర్లక్ష్యం కూడా ఉందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అప్పల రాజు, వైస్ ఎంపీపీలు విజయలక్ష్మి, కొత్తపల్లి శ్రీని వాస్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో నిబంధనలు పాటించాలి



పెట్రోల్ బంక్‌లో తనిఖీలు చేపడుతున్న తహసీల్దార్ లక్ష్మీదేవి, సీఎస్‌డీటీ రవి

దేవరాపల్లి : పెట్రోల్ బంకుల్లో కచ్చితంగా నిబంధ నలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని స్థానిక తహసీల్దార్ పి.లక్ష్మీదేవి హెచ్చరించారు. ఈ మేరకు దేవరాపల్లిలోని పెట్రోల్ బంక్‌ను సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్ రవితో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోల్ బంక్‌లో రికార్డులను, మరుగుదొడ్లు, తాగునీటి వసతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెట్రోల్ బంకుల్లో స్టాక్ రిజిస్టర్లు, అమ్మకం, కను గోలు వివరాల రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. పెట్రోల్ కొలతల్లో తేడాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు.